TGV GROUP

SREE RAYALASEEMA
HI-STRENGTH HYPO LTD.
CIN:L24110AP2005PLC045726

REF: SRHHL/BSE/SEC/2017-18 04.09.2017

**To**

**B S E Limited**
**(DCS-CRD)**
**25th Floor, Phiroze Jeejeebhoy Towers**
**Dalal Street**
**MUMBAI – 400 001**

Dear Sir,

**Sub:** Notice of the Board Meeting – Un Audited Financial Results Paper ads for the first quarter ending 30.06.2017-Reg.

Ref: Scrip Code: 532842

***

Please find enclosed herewith the copies of Newspaper ads published in **Business Standard (English Daily) and Andhra Bhoomi (Telugu Daily)** on 04.09.2017 with regard to date of Board Meeting (14.09.2017) for taking on record the Un Audited Financial Results for the first quarter ending 30.06.2017.

This is for your kind information and records.

Thanking you

Yours faithfully
For Sree Rayalaseema Hi-Strength Hypo Ltd

V. Surekha

(V. Surekha)
Company Secretary
Encl: As above

Sree Rayalaseema Hi-Strength Hypo Ltd.

Andhra Bhoomi on 04/09/2017.

...పై ఏళ్ల పైమాటేనని
...ంలో మార్పుల ప్రక్రి
...రంగా పెట్టారేమోనని
...ప అధికార ప్రతినిధి
...రులతో మాట్లాడుతూ
...డు బిజెపి అధ్యక్షుడు
...ధాన మంత్రి అనిపి

రాజకీయ సహచరులను విశ్వసించడం లేదనే దాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. అంతేకాదు వచ్చే ఏడాది ప్రారంభంలో కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రాన్ని మతతత్వ రాష్ట్రంగా చేయడానికి ఆ రాష్ట్రంనుంచి ఒక 'డాక్టర్ బీటర్'ను మంత్రివర్గంలో చేర్చుకున్నట్లు

మంత్రిగా నియమించడంపైన కూడా తివారీ విమర్శలు గుప్పించారు. నిర్మలా సీతారామన్ హయంలో దేశ ఎగుమతులు, దిగుమతులు దారుణంగా పడిపోయాయని, వాణిజ్య శాఖలాగా రక్షణ శాఖను ఆమె నిర్వహించబోరని ఆశిస్తున్నామన్నారు. మైనారిటీ వ్యవహారాల మంత్రి

...పట్ల బిజెపి వైఖరి ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. ఉమాభారతినుంచి జలవనరులు, గంగానది ప్రక్షాళన శాఖలను తప్పించడంపై తివారీ వ్యాఖ్యానిస్తూ బిజెపి పాపాలతో గంగానది ఇప్పటికే మైలపడిందంటూ 'రామ్ తేరీ గంగా మైలీ..' సినిమా పాటను ప్రస్తావిస్తూ అన్నారు.

# ...జకీయ లక్ష్యాలపైనే దృష్టి

## ప్రతిభతోపాటు పలు సమీకరణాలు ■ ఆచి తూచి వ్యవహరించిన మోదీ-షా

...లు అత్యంత కీలకమైన
...టుం దక్షిణ భారత్‌కు
...ిస్తుందన్న సంకేతాల్ని
...స్తుంది. నఖ్వీకి కేబినెట్
...జీ ఐ ఎ ఎస్ అధికారి
...నమ్‌ను మంత్రిమండ
...ం కాషాయ పార్టీని
...త దగ్గర చేసే ప్రయ
...ల్ఫాన్స్‌ను మంచి అడ్మి
...పైగా కేరళలో క్రిస్టి
...దిన వ్యక్తి. ఈ రాష్ట్రంలో

బలంగా ఎదిగేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఇక్కడి క్రిస్టియన్ల మన్ననలు పొందటం చాలా అవసరం. నఖ్వీకి కేబినెట్ ర్యాంక్‌తో మోదీ మంత్రిమండలిలో నఖ్వీ ఒక్కరే ముస్లిం మంత్రి అవుతారు. కొత్తగా ప్రమాణం చేసిన మంత్రుల్లో ముగ్గురు బ్రాహ్మణులు శివప్రతాప్ శుక్లా, అశ్విని కుమార్ చౌబె, అనంత్‌కుమార్ హెగ్డేలు ఉన్నారు. ఇద్దరు రాజ్‌పుత్‌లు- ఆర్కే సింగ్, గజేంద్ర సింగ్ షెకావత్ కాగా, సత్యపాల్‌సింగ్ జాట్,

వీరేంద్ర కుమార్ దళితుడు, మిగతా ఇద్దరు హరదీప్ పూరి సిక్కు, అల్ఫోన్స్ క్రిస్టియన్. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న శుక్లాను మంత్రివర్గంలోకి తీసుకోవటం ద్వారా యుపిలో తమ పార్టీ బ్రాహ్మణులకు మరింత దగ్గర అయినట్లవుతుంది. ఇక అశ్విని కుమార్ చౌబే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు సన్నిహితుడైనప్పటికీ, సొంతరాష్ట్రం బిహార్‌లో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి సుశీల్‌కుమార్‌మోదీతో మంచి సంబంధాలు

లేవు. అయితే బిహార్‌లోని ఓబిసిల్లో పార్టీ విస్తరణలో భాగంగా చౌబేకు మంత్రివర్గంలో స్థానం తప్పనిసరి అయింది. 2015లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికను తీవ్రంగా విమర్శించిన ఆర్కేసింగ్‌కు కేబినెట్‌లో చోటు కల్పించటం అందరినీ ఆశ్చర్య పరిచింది. మాజీ హోం సెక్రటరీగా మంచి ట్రాక్ రికార్డ్ ఉండటంతో అదే రాష్ట్రానికి చెందిన రాజీవ్ ప్రతాప్‌రూడీని తప్పించి ఆర్కేసింగ్‌కు చోటు కల్పించారు. జాట్ నేత సంజీవ్ బాల్యాన్ స్థానంలోకి సత్యపాల్‌సింగ్‌ను తీసుకువచ్చారు. వీరేంద్రకుమార్ మధ్యప్రదేశ్‌కు చెందిన దళిత నేత, వచ్చేసంవత్సరం మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం మీద కొత్తగా కేబినెట్‌లో చేరిన తొమ్మిది మంది పార్లమెంటరీ, అడ్మినిస్ట్రేటివ్ సామర్థ్యాల మేలు మిశ్రమం అని చెప్పవచ్చు.

# ...ల పరిచయం

**...్ హెగ్డే (49)**
...ంచి 5సార్లు లోక్‌సభకు

...లోనే లోక్‌సభకు ప్రాతినిధ్యం
... స్థాయీ సంఘాల్లో

**... (61)**
...పట్ నుంచి ఎంపి
...కేడర్ ఐపి ఎస్ అధికారి
...గా పనిచేశారు
...మా పదక్‌ను కేంద్రం నుంచి

...ో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్
...వితప్రాంతాల్లో పనిచే

...పై పిహెచ్‌డి చేశారు

**...షెకావత్ (49)**
...ోద్‌పూర్ నుంచి లోక్‌సభకు

...గం ప్రధాన కార్యదర్శి
...ాంపియన్

ఫిలాసఫీలో ఎంఫిల్ పట్టభద్రుడు

**హర్‌దీప్‌సింగ్ పూరి (65)**
*1974బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి*
*2009-2013 వరకు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి*
*అభివృద్ధి చెందుతున్న దేశాల పరిశోధక కమిటీ చైర్మన్*
*జాతీయ భద్రత, విదేశాంగ వ్యవహారాల్లో నిపుణుడు*
*నాలుగు దశాబ్దాల పాటు దౌత్యవేత్తగా రికార్డు*

**రాజ్‌కుమార్‌సింగ్ (64)**
*1975 బ్యాచ్ ఐ ఎ ఎస్ అధికారి*
*కేంద్ర మాజీ హోంశాఖ కార్యదర్శి*
*బిహార్‌లోని ఆరా నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం*
*ఇంగ్లీష్ గ్రాడ్యుయేట్*

**కెజె అల్ఫాన్స్ (65)**
*1979బ్యాచ్ ఐఎఎస్ అధికారి*
*2011లో బిజెపిలో చేరిక*
*కంజిరపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం*
*అవినీతి వ్యతిరేక పోరులో ప్రథమస్థానం*

★★★

# జెడి(యు)కు ఆహ్వానమే లేదు

## మంత్రివర్గ విస్తరణపై లాలూ ఎద్దేవా

పాట్నా, సెప్టెంబర్ 3: ఎన్డీఏ ప్రభుత్వంలో చేరడానికి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు) ప్రధాని నరేంద్ర మోదీనుంచి కానీ, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా నుంచి కానీ ఆహ్వానమే రాలేదని ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ అన్నారు. ఆదివారం జరిగిన కేంద్ర మంత్రివర్గ విస్తరణలో జెడి(యు)కు కూడా స్థానం లభిస్తుందని చివరిదాకా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే చివరికి జెడి(యు)కు చోటు కల్పించకుండానే కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. దీనిపై లాలూ స్పందిస్తూ నితీశ్ పార్టీపై తనదైన శైలిలో వ్యంగ్య బాణాలు విసిరారు. 'కొంతమంది జెడి(యు) నాయకులు ప్రమాణ స్వీకారంకోసం కొత్త కుర్తా పైజమాలు, బుండీలు కుట్టించుకున్నారు. అయితే వారికి ఆహ్వానమే రాలేదు' అని లాలూ అన్నారు. కేంద్ర మంత్రివర్గ విస్తరణపై తమకు ఎలాంటి ఆహ్వానం రాలేదని, అలాగే తమను బిజెపి నేతలు ఎవరు కూడా సంప్రదించలేదని నితీశ్ కుమార్ శనివారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే.


శ్రీ రాయలసీమ హై-స్ట్రెంగ్త్ హైపో లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: గొందిపర్ల, కర్నూలు-518004 (ఆం.ప్ర)
CIN.L24110AP2005PLCO45726
టెలిఫోన్: 08518-280063; ఫ్యాక్స్ నెం. 08518-280090
www.tgvgroup.com

**నోటీసు**

SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు-2015 యొక్క నిబంధనలు 29 మరియు 47(1) (a) ననుసరించి, 30 జూన్ 2017తో ముగిసిన మొదటి త్రైమాసికమునకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను పరిశీలించి మరియు అనుమతించుటకు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం 14 సెప్టెంబర్ 2017 గురువారం నిర్వహించబడునని ఈ నోటీసు ఇవ్వబడినది. ఈ నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.tgvgroup.com మరియు BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) నందు కూడ లభిస్తుంది.

శ్రీ రాయలసీమ హై-స్ట్రెంగ్త్ హైపో లిమిటెడ్
సం/- వి.సురేఖ, కంపెనీ సెక్రెటరి
తేది : 01-09-2017 ప్రదేశం : హైదరాబాద్

